# రాధ అంటే ఎవ్వరదీ?...

-మరో ఛార్లెస్

అర్ధరాత్రి కావస్తోంది.

రాధకు మెలకువ వచ్చింది.

ఆ వెంటనే "నీవు లేక వీణ పలుకలేనన్నదీ నీవు రాక రాధా నిలవలేనన్నదీ" అదే పాట గుర్తుకు వచ్చింది... కో ఇన్సిడెంట్... పేరూ, పరిస్థితీ రెండూ కలవడం. అందుకే పాత కాలపు పాటలు జనజీవాలలో నిత్యం విరాసిల్లు తుంటాయి.



పూర్వం పాటలు ఎంతో మధురంగా ఉండేవో...

అంతగా అనుభూతిపొందేవారు.

ప్యారిస్ టీ అడ్వర్టయిజ్‌మెంట్ తలపుల్లోకి రాగానే ఆ వెంటనే మాధవ్ గుర్తుకు వచ్చాడు. 'వాట్ ఏ గ్లూమీ డే... ఇలాంటప్పుడు మాధవ్ ఉంటే... వేడి వేడి టీ తాగి... రైనీ సాంగ్స్ ఆఫ్ ఎర్లీయర్ ఇయర్స్ - క్యాసెట్ వేసుకుని చూస్తే... ఒకరి స్పర్శానుభూతిలో ఒకరు కరిగిపోయే వారు.

ప్యార్ హు ఆ. ఇకరాక హు ఆ హై

ప్యార్ సే ఫిర్ క్యూడరతా హై దిల్

కహతాహై దిల్ రస్తా ముష్కిల్

మాలుమ్ నహీహై కహా మంజిల్... ఈ నాటి కలర్ చిత్రాలలో వర్షానుభూతిని పొందడం సాధ్యంకాదు. వర్షానుభూతినే పొందుతాం.

వాట్ ఏ వండర్ మెలోడీ - అండ్ వండర్ ఈవెంట్... రాజకపూర్ నర్గీస్... ఒక గొడుగు... స్టూడియోసెట్‌లో కృత్రిమ వర్షం అయినా సరే ప్రతీయువతీ ఒక నర్గీస్...ప్రతి యువకుడు ఒక రాజ్‌కపూరై ఆ చక్కిలి గిలినీ... వెచ్చదనాన్నీ అనుభవించాల్సిందే...

ఇంతకీ మాధవ్ ఇప్పుడు ఏం చేస్తుంటాడు? ఇలాగే ఆలోచిస్తుంటాడా?

ఆ పాటలో లాగే ప్రేమ పర్వం నుండి పెళ్ళి పర్వం లోకి అడుగిడబోయే ముందు భయం వేసింది.

ప్రేమ ప్రయాణం పెళ్ళి వరకే అన్నారు. ప్రేమ జీవితం అంటే పెళ్ళి వ్యాపారం అన్నారు. పూర్తిగా కాదన లేని సత్యాలివి. అర్థ సత్యాలు.

కాని తానూ - మాధవ్ వాటికి అతీతంగా ఉండ దలుచుకున్నారు.

దునియా సేతో హమ్‌కో దుఖహా బాంటే

ఆ పనీ రస్తే మే బిఖరాయే కాంటే

హమ్‌నే సజాయా ప్యార్‌సే అపనీ గలియా

కాంటే చున్ - చున్ కర్ బిఖరాయే కలియా

యే బాతే ఓ రాతే భూల్ జాయే హమ్

తో ముఝే యాక్షన్ దిలానా హ భూ కన్‌జనా...

కిషోర్-లతల గంధర్వ స్వరాలు.

ఎన్నిసార్లు వింటే మాత్రం తనివి తీరుతుందా? ఆనంద్ బక్షీ సాహెబ్ ఆప్‌కో జోహార్.

ఈ ప్రపంచం మనకు దుఃఖాన్ని పంచినా మనమార్గం లో ముళ్ళు పరిచినా... మనం మాత్రం ప్రేమతోనే మన పొదరింటిని అలంకరించుకుందాం.

ముళ్ళను సరిచేసి పూలు పరుచుకుందాం.

ఈనాటి ఈ మన బాసలను ఓ ప్రియా నేనెప్పటికైనా మరిచిపోతే నువ్వు గుర్తు చేయాలి. మరచిపోవు కదూ.

"లాభం లేదు... చలాన్ని చదువుకుంటేనే గాని... ఈ వర్షపు రాత్రి... మాధవ్ లేకుండా ఉండలేను" బుక్‌షెల్ఫ్ వైపునకు నడిచింది రాధ.

చలం మ్యూజింగ్స్ చేతిలోకి తీసుకుంది.

మృదు - మధురంగా కాలింగ్ బెల్ చప్పుడు.

ఆశ్చర్యంతో కన్నులు అరమోడ్పులయ్యాయి.

ఎవరబ్బా? ఈ అర్ధరాత్రప్పుడూ?...ఎవరైతే నేం మాధవ్ కాడు... చుట్టాలా? బాబోయ్... ఇంత రసానుభూతి ఖూనీ అయిపోదూ... విశాల్ బావో లేకపోతే తన క్లాస్ మేట్ రేణుకో వచ్చి ఈ రొమాంటిక్ వెదర్‌ని మరింత హ్యూమర్ రొమాంటిక్ వెదర్‌గా మార్చకూడదా?... తప్పేదేముంది?

"ఎవరు?.. ఎవరండీ?..." అడిగింది.

"నేనండీ... మురళిని..."

తలుపు తీసింది రాధ... ఎదురుగా మురళి... ప్రక్క అపార్ట్‌మెంట్‌లోని బాచిలర్ స్టూడెంట్.

ఏమిటన్నట్లు చూసింది?

"కొంచెం మంచినీళ్ళిస్తారా? దాహంగా ఉంది."

ఫక్కున నవ్వింది రాధ... సూటిగా మురళిని రాధ గమనించలేదు గాని ఆ నవ్వుకు మురళి మొఖం వెయ్యి వోల్టుల బల్బ్ లాగ వెలిగిపోయింది.

ఈ జన్మకిది చాలు అనే సంతృప్తి అతని ముఖంలో వెల్లి విరిసింది. టీనేజీ యువకులు అల్ప సంతోషులు.

"ఎందుకండి, నవ్వుతారు?" చిరునవ్వుతో అడిగాడు మురళి.

"కాకపోతే ఏంటయ్యా! ఈ వాతావరణంలో నీకు దాహం వేస్తోందా? వేడివేడిగా ఏ టీయో తాగాలి అనిపించాలి గాని... రా లోపలికి... నేనూ ఏమీ తోచని స్థితిలో ఉన్నాను. కంపెనీగా ఉంటావు,.. నేనెలాగూ టీ చేసుకుందామనుకుంటున్నాను" అంటూ లోపలికి నడిచింది రాధ.

సంభ్రమంగా లోపలికి నడిచాడు మురళి.

రాధ... తెలివి తక్కువదేం కాదు. యువకుల మనోభావాలెరిగినదే... ఒక గ్లాసులో మంచినీళ్ళు బల్లమీద ఉంచి...

"... ఇంకే వంకా దొరకలేదా మురళీ మంచి నీళ్ళ వంక పెట్టావు. ముక్కు సూటిగా ఉండాలోయ్... ఆపోజిట్ సెక్స్ అంటే ఒక ఆకర్షణ - ఒక చూపు -ఒక మాట చాలు- సంతృప్తి పడడానికి.

వాతావరణం ఇలా ఉంది... వేడి... వేడి... టీ తాగి కబుర్లేసుకుంటే...


ఆ కబుర్లలో... గులాం అలీ.. మైఖేల్‌జాక్సన్- స్పీల్- బెర్గ్- షాహరుఖ్ ఖాన్, మాధురీ దీక్షిత్, చలం. షేక్స్‌పియర్, షెల్లీ సుస్మితాసేన్, మదర్ థెరిస్సా ఇలా వీళ్ళందరూ దొర్లిపోతుంటే అబ్బా ఎంత బాగుంటుందో?

మాధవ్ లేడు... మా విశాల్ బావో - రేణుకానో ఇలాంటప్పుడు ఉంటే ఎంత మంచి కంపెనీ ఇచ్చేవారో. సందడే సందడి అనుకుంటూ ఉంటే నువ్వొచ్చావు.

నీ నిద్రకు భంగం అనుకుంటే వెళ్ళొచ్చు. అఫ్‌కోర్స్.. నువ్వు పోవడానికి రాలేదనుకో..." అ మాట అని క్రీగంట చూసింది రాధ.

నైట్ డ్రస్‌లో ఉన్న మురళి అందంగా సిగ్గుపడ్డాడు. అడ్మైరింగ్‌గా చూసింది రాధ.

అది అతను గమనించి ఉంటే ఎంత బాగుండేది? ఏదీ కన్నెత్తి చూసే సాహసం ఎక్కడ? అంటీ ముట్టనట్టు ప్రవర్తిస్తే కలిగే ఆసక్తి రాసుకు పూసుకు తిరిగేటప్పుడు ఉండదుగాక ఉండదు మరి.




బి.సుధీర్,బి-39/15,లాబ్ క్వార్టర్స్,కాంచన్ బాగ్,హైదరాబాద్-500 258.

# సౌత్‌లో కాజోల్

హిందీలో బిజీగా ఉన్న యువతార కాజోల్ అతి త్వరలోనే ఓ తెలుగు చిత్రంలో నటిస్తోందనే వార్త వినిపిస్తోంది. ఆ సంగతి అలా ఉంటే ఒక తమిళ చిత్రంలో నటించడానికి కాజోల్ ఒప్పుకుందిట. "బొంబాయి" చిత్రం కెమెరామాన్ రాజీవ్ మీనన్ - దర్శకత్వం వహిస్తున్న తమిళ చిత్రంలో కాజోల్ నటిస్తోంది. ఈ సినిమాలో ఇద్దరు హీరోలు. ఆ ఇద్దరూ మరెవరో కాదు - అరవింద్ స్వామి, ప్రభుదేవా. దక్షిణాదిన కాజోల్ ప్రవేశం మంచిలవ చిత్రంతోనే జరుగుతోందన్న మాట.

-మౌర్య



"ఇదీ మా పుట్టింట్లో అయితే ప్రక్కవాళ్ళకు డిస్టర్బ్ అయినా సరే ఇంటిల్లిపాదీ లేచిపోయి, ఎంత సందడి చేస్తామో? ఈ మాగ్జైన్ చూస్తూ ఉండు టీ తెస్తా" అనేసి వెళ్ళిపోయింది... రాధ కిచెన్‌లోకి.

"యూ మై యువర్ రైట్ ఛాయిస్ బేబీ..." పెప్సీకో లా అడ్వర్టయిజ్‌మెంట్‌లో అమీర్‌ఖాన్‌లా అయ్యాడు మురళి.

"...ఇప్పుడు చెప్పు. ఏం చేద్దాం?... చెస్ ఆడదామా, కార్డ్స్ ఆడదామా? జి.కె పరీక్షించుకుందామా? అంత్యాక్షరి ఆడదామా? ఏదన్నా క్యాసెట్ చూద్దామా?..." అంటూ టీ తెచ్చి బల్లమీద పెట్టింది రాధ.

"అసలు నేను ఎప్పటి నుంచో చెబుదామను కుంటున్నానోయ్... నువ్వు నన్నలా పిలవడం నాకు నచ్చలా?... రాధ నా పేరు - రాధ అని పిలవొచ్చు. మన్నించాలను కుంటే రాధగారూ అని పిలవొచ్చు..." అన్నది రాధ.

మురళి మనసు ఉబ్బి తబ్బిబ్బౌతోంది. ఈ రెస్పాన్స్‌కు బయట వర్షం హెచ్చింది. వాతావరణంలో తేమ పెరిగింది.

రాధ లేచి వెళ్ళి ఆడియో ఆన్ చేసి వచ్చింది.

ఋతు హై మిలన్‌కీ సాథీమేరే ఆరే
ముఝ్కో కహా లేచల్ నదియా కినారే
గావోమే- ఖిలోమే- బాహోంకే సహారే...

లతతో రఫీ జత కలిపాడీపాట.

ప్రేమ ఋతువు వచ్చింది. ఓ ప్రియా నీ బాహు బంధాలలో అలరించడానికి... ఏ గ్రామ సీమలలోని పచ్చని ప్రకృతిలోకి... ఏ నదీ తీరానికో తీసుకుని పో.

మురళికి ఇవన్నీ ఆమె ఆహ్వాన సంకేతాల్లా ఉన్నాయి. తంతే బూరెల గంపలో పడటం అంటే ఇదే అను కుంటున్నాడు.

ఫ్రీగా మూవ్ అయ్యే రాధ ఎక్కువగా క్యాంప్‌లకు వెళ్ళే మాధవ్... చదివే చౌకబారు తెలుగు సాహిత్యం. చూసే తెలుగు సినిమాలు, పగటి కలెన్నో ఆలోచనలు కలిగించి ఏవేవో ఊహించుకుంటున్నాడు...

మాధవ్ వల్లన రాధకు శృంగార సుఖం లేదు.

అందుకే అంత చనువుగా ఉంటుంది.

తాను అనుభవశూన్యులమై ఆగిపోతున్నాడు. ఆ బ్యాంక్‌లో పనిచేసే పరుచ్ ఈ పాటికి కథ కానిచ్చేసి ఉంటాడు. తాను తన ఫ్రెండ్సుకు అలాంటి కథలెన్నో అల్లి మరీ చెప్పుతున్నాడు.

వాళ్ళ దృష్టిలో ఇప్పటికే రాధకూ, తనకూ శారీరక సంబంధాలున్నాయి. ఇప్పుడు అది నిజం కాబోతోంది. తమకంగా ఉన్నది.

"ఏమిటాలోచిస్తున్నావోయ్ - పరధ్యానంగా... రెండాటలు వేసుకుందాంరా." అంది ప్లేయింగ్ కార్డ్స్ అందుకుంటూ...

ఈ సాహిత్యం ఈ సినిమాలు కలిసి ఏం మాట్లాడినా శ్లేష ధ్వనించేట్లుగా చేస్తున్నాయి.

వేసుకుందాం. అనే మాట అసలు అర్థాన్ని వదిలించుకుని వేరే అర్థంలోకి చెలామణీ అవుతోంది ఇప్పటి రోజుల్లో.

"మధురం... మధురం ఈ సమయం.
ఇక జీవితమే ఆనందమయం."

పాడుతోంది రాధ. తన నుద్దేశించే అనుకున్నాడు మురళి.

"మీరు చాలా బాగా పాడతారు రాధగారూ."

"థాంక్స్ ఫర్ యువర్ కాంప్లిమెంట్... నాకు గొంతు ఆపరేషన్ జరిగాక మెలోడీ టచ్ కోల్పోయాను. కానీ ప్రొఫెషనల్ సింగర్ కావలసిన దాన్ని తెలుసా..."

"కహీ పె నిగాహే... కహీపె నిశానా" నేను పాడుతుంటే... నన్ను చూడకుండా విన్నవారు షంషాద్ బేగమే పాడుతోందను కునేటంత భ్రాంతిని కలిగించే దాన్ని."

కహీ పె నిగాహే - కహీ పె నిశానా... పాట.

చూపులు ఒకవైపు గురి ఒక వైపు.

దెబ్బ మీద దెబ్బ కొడ్తోంది అనుకున్నాడు మురళి. కల్పనల్లో కథలల్లి స్నేహితులకు వినిపించేవాడు గానీ ప్రాక్టికల్‌గా అసలు ప్రపోజ్ చేయడం ఎంత కష్టమో తెలిసి వస్తోంది.

"పోనీ కేసెట్టు చూద్దాం. 'ఇన్‌డీసెంట్ ప్రపోజల్' చూశావా?"

"చూశాను..." అన్నాడు మురళి.

ఏం సినిమా ప్రసక్తి తెచ్చిందిరా బాబూ మార్గం సుగమం చేస్తోంది.

ఆ సినిమాలో బాగా డబ్బున్న వాడొకడు ఇంకొకడి పెళ్ళాన్ని ఒక రాత్రికి తనతో పడుకోడానికి పంప మంటాడు. కొన్ని కోట్ల రూపాయలు ఇస్తానని ప్రలోభ పెడ్తాడు.

డబ్బంటే ఎవరికి చేదు... ఒప్పుకుంటారా దంపతులు... నష్టం చూపించరు గాని... ఆ రాత్రికి గురుడు ఎంజాయ్ చేసుంటాడు.

ఆ హీరోయిన్ అందిలా ఉంటుందిగాని భలే చేసింది ఆ కేసెట్ చూద్దాం అంటోంది అంటే... ఆలోచనలు అర్థోక్తిలో ఉండగానే రాధ మాట్లాడింది.

"నువ్విక్కడికి ఏదో అరుదైన తెలుగు కథ చదివి వచ్చావు. తెలుగు సినిమాల తాలూకు భావాల గందర గోళం నీలో సుడులు తిరుగుతోంది 'యామై కరెక్ట్.'"

ఖంగుతిన్నాడు మురళి.

తన భావాలను ఆమె చదివేసింది.

వచ్చే ముందే... ఓ పత్రికలో కథ చదివాడు. అందులో ఇలాగే ఓ వర్షం పడుతున్న రాత్రి. పక్కింటి ఆంటీ... ఓ బాచిలర్ యువకుడిని అదే పొరుగువాడిని ఆహ్వానించి ఆ రాత్రంతా యవ్వనపు విందు రుచి చూపిస్తుంది.

ఆ కథ చదవగానే రాధ ఆంటీ గుర్తుకు రావడం, మాధవ్ అంకుల్ క్యాంప్‌కు వెళ్లడం గుర్తుకు వచ్చాయి. అంతే ఇటు వచ్చాడు.

అంతేకాదు మొన్న చూసిన "ప్రియుడా? మొగుడా?" చిత్రంలో నాయికకు మొగుడు కంటే ప్రియుడంటేనే మోజు. మొగుడటు వెళ్ళగానే ఇటు ప్రియుణ్ణి పిలిపించు కుంటూ ఉంటుంది.

గుమ్మం వరకూ తనంత తాను వస్తే వచ్చి ఉండవచ్చు కాని గుమ్మం లోపలకు ఆహ్వానించింది రాధేకదా.

అసలెలాంటి ఉద్దేశం లేకుండా పరాయి మగాడితో అంత చనువుగా ఉంటారేమిటి ఎవరన్నా? ఇది కేసే అనే అభిప్రాయానికి వచ్చేశాడు మురళి.

వాట్ ఏ పిటీ... పెంపర్లాడేది మగాడు... కేస్ అనిపించుకొనేది ఆడది.

"ప్రియుడా! యు ఆర్ ఎ గ్రేట్ హిపోక్రైట్."

"వాట్ ఎ గ్రేట్ మూవీ... ప్లేటోనిక్ లవ్... ఒక వెన్నెల రాత్రిలో సహజమైన ప్రకృతి నేపథ్యంలో స్నేహంగా... సన్నిహితంగా ఓ స్త్రీతో గడపాలని తీవ్రమైన వాంఛ...

దానికి వాళ్ళు చెల్లించిన మూల్యం పొందిన అశాంతి... మనం ఎంత హిపోక్రైట్సమో... ఆ చిత్రం ప్రకారం చూస్తే నాకు ఒప్పనిపించింది.

ఒకరి పెళ్ళాంతో ఒక రాత్రి గడపటానికి కోట్లు రూపాయలట... మన కెంత నేర్పు, ఒక ఆడదీ ఒక మగాడూ కలిసినప్పుడల్లా గుర్తొస్తుంది అదే..." చివర.

తనని కదిలిస్తున్న ఏదో ఫీలింగ్ కలిగింది మురళికి.

బిక్కచచ్చి పోయాడు.

ఉత్సాహమంతా చచ్చిపోయింది.

"నువ్వు బ్లూ ఫిలిమ్ ఎప్పుడన్నా చూశావా?" ఆసక్తిగా అడిగింది రాధ.

ఇది మరో శరాఘాతం.

అసలీ రాధనన్ను ఆడించడంలేదు గదా అనుకున్నాడు మురళి.

హౌ షేల్ ఉత్ ఐ?

బ్లూఫిలింస్ గురించి మాట్లాడుతుందా? బరితెగించిన ఆడది కాకుంటే... ఒక విషయం అతను ఒప్పుకుంటున్నాడు. బరి తెగించిన వాళ్ళే బ్లూ ఫిలింస్ గురించి మాట్లాడతారని... దానికి తనకు అంటే పురుష జాతికి మినహాయింపు ఇచ్చుకుంటున్నాడు. మరి తాను ఆ బ్లూ ఫిలింస్ కోసం వెంపర్లాడతాడు గదా. అదలా ఉంచి ఇప్పుడు సమాధానం ఏం చెప్పాలి.

చూశానా? చూడలేదా?

ఆవులిస్తే పేగులు లెక్కపెట్టేట్టుంది. చూడలేదు అంటే ఊరుకుంటుందా? చూశాను అంటే ఏం చేస్తుందో?

"నేను చూశాను. మాధవని అడిగి తెప్పించుకుని మరీ చూశాను. చూసినంత సేపూ ఎక్సయిటింగ్‌గా చూశాను! మొదటిసారి కదా. ఆ తరువాత చిరాకేసింది. అసలు శృంగార జీవితం అంటేనే రోత పుట్టింది ఒకటి రెండు రోజులు! అది చూడలేదనుకో... 'చూడాలి... చూడాలి' అనిపించేది అవునా? అందనంత వరకే దేనిమీదైనా ఆసక్తి, ఏమంటావు?"

గతుక్కుమన్నాడు మురళి.

గూఢార్థం ఏం లేదు గదా ఆ మాటల్లో.

"ఒరే బచ్చా... నీ తైతక్కలెందుకో నాకు తెలుసు... నేను నీకు అందానా- ఇక ఇంతే సంగతులు!

'అందాన్ని నేను - ఆనందాన్ని నేను
అందీ అందక నిన్ను ఆడించుతాను.'"

పాట గుర్తుకు వచ్చింది మురళికి.

"ఏమిటో బాబూ నీ మౌన వ్రతమా ఏమిటి? మూగిలా మాట్లాడవు! ఏదో కాలక్షేపం అవుతావు అనుకుంటే మరీ బోరు కొట్టిస్తున్నావు..." రాధే అంది.

"మాధవ్‌గారు తరుచు క్యాంపులకు వెళ్తుంటారు. మీరిలా ఒంటరిగా ఉంటుంటారు. ప్చ్... నాకైతే బాధేస్తోంది."

ఇంక మనసులో గుద్దులాట అనవసరం అనుకుని పెదవి విప్పాడు మురళి.

"నా కెందుకు బాధ. కందకు లేని దురద కత్తిపీటకు అన్నారు నీలాంటి వాళ్ళని చూసే. విరహమోయ్. విరహం. విరహం కూడా సుఖమే కాదా. నిరంతరం చింతన మధురమే గదా- అన్నారు పింగళి. ఏ కష్టం కాదులే" గాలి తీసేసింది.

మధురం అట మధురం... కొంచెం అడిగితే లోకువై పోతుందని ఈ వేషాలు.

తెచ్చిగట్టిన వైనం తన మీద లేకుండా చేసుకోవటానికి.

ఆడదా - మజాకా అనుకున్నాడు.

అయితే తన తల్లి కూడా అలాంటి ఆడదే అనే విషయం మరిచిపోయాడు ఆ కామ ప్రవాహంలో.

"అది కాదండీ... మగాళ్ళకేం ఎన్ని దారులుంటాయ్. మీలా మడికట్టుకుని మాధవ్‌గారుంటారని నేను అనుకోను. మీరిక్కడేమో విరహం లాంటి పెద్ద పెద్ద మాటల్తో కాలం గడుపుతున్నారు. ఈ సమాజంలో పురుషుడికో నీతి - స్త్రీకో నీతినా? ఏం ఆడది మాత్రం మనిషి కాదా? ఆమెకు కోరికలు ఉండవా?"

బుచ్చమ్మ ఎదురుగా గిరీశం మాట్లాడిన రీతిలో అన్నాడు మురళి.

తన ఎదురుగా ఉన్నది మధురవాణి లాంటి రాధ అన్న విషయం మరిచాడు.

"హలో... ఏమిటీ నీవ్ క్రియేట్ చేస్తున్నావు. ఏంటి నీ ఉద్దేశ్యం! మాధవ్ అక్కడ మడికట్టుకుని లేడే అనుకుందాం. ఇక్కడ నేను నా మడి వదులుకోవటమే దానికి పరిష్కారమా?"

నీతి ఎవరికన్నా ఒకటేనయ్యా. కాబోయే పెళ్ళాం ఎలా కన్నెపిల్లగా ఉండాలనుకుంటారో తామూ అలాగే ఉండాలి.

"ఏమిటీ తెగచెప్పి పోతున్నావ్. ఏంటి కథ? మనసులో ఏముందో బయటకు అనేయ్ బాబూ... నేనూ ఫ్రాంక్‌గానే సమాధానం చెప్తాను."

నీళ్ళు నమిలాడు మురళి.

"చూడు మురళీ... నువ్వెందుకొచ్చావో నాకు తెలుసు. మంచి నీళ్ళు ఒక వంక. నిన్ను చూస్తే నాకు అసహ్యం కాదు ఒక జాలి...

నీకో క్యాసెట్ చూపిస్తాను. "జాగేరహో" ఇన్‌సెంట్ ప్రపోజల్ను పెడార్థం తీసుకున్నట్టు తీసుకుంటావేమో అని చెప్పుతున్నాను...

తర తరాలుగా యుగ యుగాలుగా... స్త్రీ అంతరంగం తెలుసుకోవటానికి పురుషుడి అన్వేషణ సాగుతోంది. కాని సాధ్యం కాలేదు.

ఎందుకంటే... అన్వేషణను సరి అయిన మార్గంలో కాక అడ్డదారిలో సాగిస్తున్నాడు మగాడు. నిజానికి అతని ఆత్రాన్ని తీర్చాల్సింది స్త్రీయే... అనే ఫిలాసఫికల్ టచ్ ఆ సినిమాలో ఉంది.

మురళి ఏమీలేక కళ్ళను మాత్రం అప్పగించాడు.

నెమ్మదిగా అతని హృదయకవాటాలు తెరుచుకున్నాయి. దుర్గంధం ఎగిరిపోయింది. సుగంధం వ్యాపించింది.

జాగోమోహన్ ప్యారే... పాట ప్రారంభం అయింది.

నిజానికి రాత్రంతా దాహంతో అలమటించిన కథానాయకుడి ఆర్తి కథానాయిక తీర్చింది. దాహం తీర్చింది ఎవరైతేనేం. ఒక స్త్రీ మూర్తి అది చాలు.

"రాధ అంటే ఎవ్వరది? మాధవ్ పాదాలవద్ద పువ్వు అది. అంతటి స్వామి చెంతను ఉండేనే ఆమె మనసు పూచేది...

దృష్టిని కెరీర్ వైపు నిలుపు. బిజీగా చేసుకో. ఆరోగ్యకరమైన ఆలోచనలు చేసుకో. చెత్త సాహిత్యం చెత్త సినిమాలు చూడటం మానెయ్... ఏం గిల్టీగా ఫీల్ కానక్కరలేదు. మామూలుగానే ఉంటావు.

చలం ఏం చెప్పాడో తెలుసా ఆడది రెండే రెండు కారణాల వల్ల పురుషుడికి లొంగి జీవితాన్ని దుఃఖమయం చేసుకుంటోంది.

ఒకటి తననేమన్నా చేయాలనే కుతూహలం వల్ల, రెండవది ఏదన్నా చేస్తాడేమోననే భయం వల్ల. ఆ రెండూ నాకు లేవు. నేను చలం ఏకలవ్య శిష్యురాలిని. తెలిసిందా?"

తలదించుకున్నాడు మురళి.

లేచి బయటకు నడిచాడు.

"తోటనిండా మల్లియలు- తుంటరిపాటల తుమ్మెదలు
అల్లరి తుమ్మెదల అలికిడి వినగానే
మల్లెలు సవరించు సయ్యాటలా

రాధ పాడుతోంది. తన ముద్దెంచే అని తెలిసిపోతోంది మురళికి.

ఒక పిల్ల తెమ్మెర అతని హృదయాన్ని తాకి ఆహ్లాదపరిచింది. సరికొత్త అనుభూతి ఇది. ఇంకా ఆ అనుభూతిని నిలుపుకునే ప్రయత్నమే చేస్తాడతడు. అందులో సందేహం లేదు.

సిహెచ్. ఈశ్వరరావు
నవజ్యోతి పబ్లిక్ స్కూల్,
మసీద్ వీధి, ఇస్లాం పేట,
విజయవాడ - 520 001.